

మూల్యాంకనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

పదో తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిచేశారు.

- 8లో..



దూసుకొచ్చిన మృత్యువు

కూలీలతో వెళ్తున్న ట్రక్కును వెనుక నుంచి వేగంగా వస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, 9 మంది గాయపడ్డారు.

- 8లో..

గరిష్ఠం/కనిష్ఠం
42 /26

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. వాతావరణం పొడిగా ఉంటుంది. ఉక్కపోత అధికం.



న్యూస్‌రీల్

సమరయోధులకు ఘన నివాళులర్పిద్దాం

● ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవి



స్వాతంత్య్ర సమర యోధుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

పెద్దదోర్నాల: గిరిజన స్వాతంత్య్ర సమర యోధుల వర్ధంతిని ఏటా ఘనంగా నిర్వహించుకుందామని ఎమ్మెల్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవి అన్నారు. మంగళవారం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్తూ మండల పరిధిలోని తుమ్మలబైలు గిరిజన గూడెంలో ఆయన కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా గూడెంలో ఏర్పాటు చేసిన స్వాతంత్య్ర సమర యోధులు కుడుముల హనుమంతప్ప, కుడుముల పెద్ద బయ్యన్నల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన సమరయోధులు కుడుముల హనుమంతప్ప, కుడుముల పెద్ద బయ్యన్నల వర్ధంతిని పురస్కరించుకుని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకుందామన్నారు. తాను గతంలో ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఈ ప్రాంతంలో పర్యటించానని, గిరిజనుల సమస్యలపై అవగాహన ఉందని అన్నారు. గూడేల్లో నెలకొన్న గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయనను స్థానిక చెంచు గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్‌నాయక్, ఉపాధ్యాయుడు మూగెన్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో మెరిసిన తెలుగు తేజం



విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న చంద్రశేఖర్

దర్శి: ఇండియన్ పారాలింపిక్ సిట్టింగ్ వాలీబాల్ భారత జట్టుకు పురుషుల జట్టు తరపున దర్శికి చెందిన వేల్పుల విజయ్‌కుమార్ ఎంపికయ్యారు. వరల్డ్ పారాసిట్టింగ్ వాలీబాల్ ఏషియన్ చాంపియన్ షిప్ 2023కు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి విజయ్‌కుమార్ ఒక్కడే ఎంపికయ్యారు. జూన్ 30 నుంచి జూలై 9వ తేదీ వరకు కజకిస్తాన్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. విజయ్‌కుమార్ గుంటూరు జీజీహెచ్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో స్టాఫ్ నర్స్‌గా విధులు నిర్వహిస్తూ క్రీడల్లో పాల్గొంటున్నాడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి తల్లి సంరక్షణలో పెరిగి పెద్దయ్యాడు. క్రీడలపై విజయ్‌కుమార్‌కు ఉన్న ఆసక్తిని చూసి స్తోమత లేకపోయినా తల్లి ప్రోత్సహిస్తూ వస్తోంది. ఈ సందర్భంగా ఆడబోతున్న విజయ్‌కుమార్‌కు ఆల్‌ఇండియా వాలీపారాలింపిక్ సిట్టింగ్ వాలీబాల్ ప్రెసిడెంట్ ఎమ్.చంద్రశేఖర్ , పలువురు అభినందనలు తెలిపారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

● జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు



భూసేకరణపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ఒంగోలు అర్బన్: జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి చేపట్టిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనంలో బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణ పనులపై సమావేశం నిర్వహించారు. దీనిలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖల నుంచి నివేదికలు త్వరగా అందజేయాలన్నారు. భూసేకరణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పట్టా, అసైన్‌మెంట్ భూముల అవార్డులు, ప్రభుత్వ భూముల అప్పగింత ప్రక్రియను త్వరగా పూర్తి చేసి భూమిని హైవే అథారిటీకి స్వాధీనం చేయాలన్నారు. దీనిలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పీడీ, ఎక్స్‌ప్రెస్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



అధికారంలో ఉన్న కాలంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాను గాలికొదిలేశావు. జిల్లాలోని కీలకమైన సాగునీటి ప్రాజెక్టులను విస్మరించావు. ప్రధానంగా జిల్లా వాటాగా పంపిణీ చేయాల్సిన సాగర్ జలాలు ఇవ్వకపోవడంతో పశ్చిమ ప్రకాశం ఐదేళ్లూ కరువుతో విలవిల్లాడింది. తాగునీటికీ కటకటలాడింది. పచ్చని పొలాలు బీళ్లుగా మారాయి. సాగు, తాగునీటిని తీర్చే కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశావు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను ఎండబెట్టావు. జిల్లా అంతా కరువు విలయ తాండవం చేసింది. ఇదిగో.. అదిగో అంటూ రామాయపట్నం పోర్టుకు రూపాయి నిధులు కేటాయించకుండా.. డీపీఆర్ రూపొందించకుండా ఎన్నికలకు ముందు హడావుడిగా స్టిక్కర్ శిలాఫలకం వేశావు. మెరుగైన వైద్య సేవలు అందక విలవిల్లాడిన పశ్చిమ ప్రకాశంలో కనీసం మెడికల్ కళాశాల కట్టే ఆలోచన కూడా చేయలేదు. ప్రకాశానికి ఏం ముఖం పెట్టుకుని వస్తున్నావో ప్రజలకు చెప్పు చంద్రన్న..!

ఐదేళ్లూ వంచన

నిన్ను నమ్మేదెలా బాబు

- నాడు జిల్లాకు చేసింది శూన్యమంటున్న ప్రజలు
- ఒక్క ఏడాది కూడా వరికి సాగర్ నీళ్లు ఇవ్వలేదని మండిపడుతున్న రైతాంగం
- నీటి సరఫరా పేరుతో తమ్ముళ్లకు కోట్లాది రూపాయలు దోచి పెట్టిన వైనం
- వెలిగొండ పాపం మీదేనంటూ పశ్చిమ ప్రకాశం ప్రజల ఆగ్రహం
- రామాయపట్నం పోర్టును నీరుగార్చారు
- మొసలి కన్నీరు కార్చేందుకు నేడు పశ్చిమ ప్రకాశానికి బాబు రాక
- నేటి నుంచి మూడు రోజులు చంద్రబాబు పర్యటన

సాక్షి ప్రతినిధి, ఒంగోలు:

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటేనే కరువు, కాటకాల జిల్లా. సాగునీరు సంగతి దేవుడెరుగు 2014 నుంచి 2019 ఏప్రిల్ వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో తాగునీటికి కూడా గగనమయ్యేది. ఒకపక్క ఏడాది పొడవునా వర్షాలు పడకపోవటంతోపాటు జిల్లాకు రావాల్సిన నాగార్జున సాగర్ జలాలను సైతం టీడీపీ పాలకులు సక్రమంగా రాబట్టేవారు కాదు. దీంతో జిల్లాలో కరువు కరాళ నృత్యం చేసేది. గ్రామాలకు గ్రామాలు జిల్లాను వీడి పట్టణాలు, నగరాలకు వలసలు వెళ్లేవారు. పంటల సంగతి ఎలా ఉన్నా తాగునీటి కోసం కిలో మీటర్లకొద్దీ వెళ్లి బిందెడు నీళ్లు తెచ్చుకొని గొంతు తడుపుకొనే పరిస్థితి ఆనాడు నెలకొంది. ఒక్కమాటలో చెప్పాలంటే చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చేసింది శూన్యం. అప్పటి టీడీపీ ప్రభుత్వ పాలనకు ఇప్పటి వైఎస్సార్‌సీపీ పాలనలను జిల్లా ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి భిన్నంగా ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మూడు రోజుల పాటు పశ్చిమ ప్రకాశంలో పర్యటించేందుకు చంద్రబాబు వస్తున్నాడు. బుధవారం సాయంత్రానికి గిద్దలూరు నియోజకవర్గానికి చేరుకుంటున్న చంద్రబాబు గురు, శుక్రవారాల్లో మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో పర్యటించి మొసలికన్నీళ్లు కార్చేందుకు వస్తున్నాడు.

ఒక్క సంవత్సరం కూడా వరికి సాగర్ నీరు పూర్తిగా ఇవ్వలేని చంద్రబాబు:

ఐదేళ్ల పాలనలో ఒక్క సంవత్సరం కూడా జిల్లాలోని సాగర్ ఆయకట్టు కింద వరికి సాగర్ నీరు ఇవ్వలేని చంద్రబాబుపై అప్పట్లో జిల్లా ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక పుష్కలంగా జిల్లాకు సాగర్ జలాలు అందాయి. దీంతో పంటలు బాగా పండి ఉపాధి దొరికి వలసలకు చరమ గీతం పాడినట్లయింది.

వెలిగొండ పాపం చంద్రబాబుదే..

జిల్లాకు అత్యంత ముఖ్యమైనది ప్రాజెక్టు వెలిగొండ. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఏమాత్రం పట్టించుకోకుండా వెలిగొండ పనులు గాలికి వదిలేసిన సంగతిని ఇక్కడి ప్రజలు మర్చిపోలేదు. ఒకటో టన్నెల్‌ను కేవలం ఐదు కిలో మీటర్లు కూడా పూర్తిచేయలేకపోయారు. తన సొంత మనిషి సీఎం రమేష్‌కు కాంట్రాక్టు ఇప్పించి రూ.కోట్లు కొల్లగొట్టాడు తప్ప ప్రాజెక్టు పనులు మాత్రం ముందుకు సాగలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మొదటి టన్నెల్ ఇప్పటికే పూర్తి చేశారు. రెండో టన్నెల్ కూడా ఈ సెప్టెంబరు, అక్టోబరులో పూర్తి చేసి... అక్టోబరులో మళ్లీ వచ్చి ఆ వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని ఇటీవల మార్కాపురం వచ్చిన సీఎం జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. రెండో టన్నెల్ ఇక మిగిలి ఉన్నది 1.8 కిలోమీటర్లు మాత్రమే. మరో ఐదారు నెలల్లో పూర్తి చేసి నల్లమల సాగర్‌ను ప్రారంభిస్తానని భరోసా ఇచ్చారు.

జిల్లాకు సాగర్‌నీటి రాక ఇలా..

సంవత్సరం	నీటి పరిమాణం (టీఎంసీల్లో)
టీడీపీ హయాంలో..	
2016	4.64
2017	20.25
2018	36.22
వైఎస్సార్ సీపీ హయాంలో..	
2019–20	60.57
2020–21	67
2021–22	69
2022–23	70

రామాయపట్నం పోర్టును వదిలేశాడు...

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల ఆకాంక్ష, యువతకు ఒక భరోసా అయిన రామాయపట్నం పోర్టును గాలికి వదిలేశాడు చంద్రబాబు. 2019 సాధారణ ఎన్నికలకు ముందు వచ్చి పైలాన్‌ను ఆవిష్కరించి మ...మ అనిపించాడు. అది కూడా ఉత్తుత్తికే అన్న చందంగా తయారు చేశాడు తప్ప జిల్లా ప్రజలకు ఒరిగిందేమీ లేదు. జిల్లా నుంచి వామపక్ష నేతలు, తన పార్టీ నేతలు వెళ్లి జిల్లా అభివృద్ధికి సాయం చేయండి అని అడిగితే "ప్రకాశం జిల్లా నాకేమి ఇచ్చింది...ఎన్ని సీట్లిచ్చింది" అని నిస్సిగ్గుగా అన్న వేసిన విషయాలను ఎలా మరిచి పోతారని ప్రజలు నిలదీస్తున్నారు. అదే సీఎంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత రామాయపట్నం పోర్టుకు శంకుస్థాపన చేసి పోర్టు నిర్మాణాన్ని వేగంగా చేపట్టారు.

కరువు, దాహార్తితో విలవిల్లాడిన ప్రజలు:

చంద్రబాబు..కరువు అన్నదమ్ములని జిల్లా ప్రజలు గత అనుభవాలను నెమరేసుకుంటున్నారు. చంద్రబాబు పాలనలో 2015 నుంచి 2019 వరకు జిల్లా కరువు కోరల్లో విలవిల్లాడిపోయింది. ఐదేళ్లు అన్ని మండలాలను కరువు మండలాలుగా స్వయంగా టీడీపీ ప్రభుత్వమే ప్రకటించింది. అయినా పంటలు నష్టపోయిన రైతులకు మాత్రం పంటల నష్ట పరిహారం ఇవ్వకుండానే దిగిపోయారు. ఆ పంట నష్టపరిహారాలను మాత్రం సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఇచ్చారు. జిల్లాతో పాటు ప్రధానంగా పశ్చిమ ప్రకాశంలో మంచినీటి కోసం ప్రజలు విలవిల్లాడారు. అయితే దానిని కూడా తెలుగు తమ్ముళ్లు వదిలిపెట్టలేదు. మంచినీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశామంటూ నెలకు రూ.కోటి ఖర్చు పెట్టి రూ.3 కోట్లు దోచుకున్నారు. ట్యాంకర్లకు దొంగలెక్కలు చూపించి తాగునీటి అవసరాల పేరుతో ప్రభుత్వ ఖజానాను లూటీ చేశారు.

పశ్చిమ ప్రకాశాన్ని ఆదుకున్న సీఎం వైఎస్ జగన్:

గతంలో ఏ ప్రభుత్వమూ చేపట్టని విధంగా సీఎం వైఎస్ జగన్ పశ్చిమ ప్రకాశం జిల్లాను ఆదుకున్నారు. వైద్యం అందక అల్లాడుతున్న పశ్చిమ ప్రకాశానికి మెడికల్ కళాశాలను మంజూరు చేసిన ఘనత జగన్‌కే దక్కింది. దాదాపు రూ.500 కోట్లకు పైగా వెచ్చించి ఇప్పటికే పనులు ప్రారంభించారు. దోర్నాలలో గిరిజన సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను కూడా మంజూరు చేశారు. వెలిగొండతో పాటు పుల్లలచెరువు మండల ప్రజల తాగు, సాగు నీటి అవసరాలు తీర్చేందుకు తీగలేరుపై టీ–5 చానల్ ద్వారా నీటిని అందించేందుకు రూ.82 కోట్లు మంజూరు చేశారు. ఇక గ్రామ సచివాలయాల ద్వారా నల్లమల మారుమూల గ్రామాల్లో సైతం ప్రభుత్వ సేవలు ఆయా గ్రామాల్లోనే ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. వలంటరీ వ్యవస్థ ద్వారా పింఛన్లు నేరుగా ఒకటో తేదీనే ఇంటికి గిరిజన గ్రామాల్లోనే అందిస్తున్నారు. ఇక జగనన్న కాలనీలు గ్రామగ్రామాన వెలిశాయి. గిద్దలూరు నియోజకవర్గంలో సైతం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 12న మార్కాపురం వచ్చినప్పుడు సీఎం అనేక సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు చేశారు.

సామాజిక న్యాయం సాధించడమే జగనన్న లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు

● వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశంలో రీజినల్ కో ఆర్డినేటర్ బీదా మస్తాన్‌రావు

యర్రగొండపాలెం: సామాజిక న్యాయం సాధించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు అన్నారు. స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు మండల పార్టీ అధ్యక్షుడు కె.ఓబుల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు, నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. బీదా మస్తాన్‌రావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు అన్ని రంగాల్లో రాణించేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని, వారితోపాటు మహిళలు 50 శాతానికి పైబడి రాజకీయ పదవులు పొందేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ కాలంలో సామాజిక న్యాయం కోసం ఏమీ చేయలేదని, ఇప్పుడు ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సామాజిక న్యాయం చేస్తామంటున్నారని, నేతి బీరకాయలో నెయ్యి ఏమాత్రం ఉంటుందో ఆయన మాటల్లో కూడా నిజం అంతే ఉంటుందని విమర్శించారు. కరోనా కష్ట కాలంలో సైతం సంక్షేమ పథకాలను అమలు పరచి పేదలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. తండ్రికి మించిన తనయుడుగా జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు, డిజిటల్ ఎడ్యుకేషన్, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ సిలబస్ ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు అండగా నిలిచారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా అభివృద్ధి పరచటానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తపన పడుతున్నారని, ఆ సంకల్పంతోనే ఆయన సుపరిపాలనను అందిస్తున్నారని అన్నారు. టీడీపీ పాలనలో వెలిగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడితే నిధులు ఎక్కడ ఉన్నాయని చంద్రబాబు నుంచి సమాధానం వచ్చిందని, ఎన్నికల సమయంలో మాత్రం ఆయనే వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని జంకె ఎద్దేవా చేశారు. పచ్చనేత ఇప్పుడు నేనే వెలిగొండ పూర్తి చేస్తా, నేనే మార్కాపురం జిల్లా చేస్తానని కపట మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టుకు వైఎస్సార్ శంకుస్థాపన చేస్తే ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేస్తున్నారని కార్యకర్తల హర్ష ధ్వానాల మధ్య అన్నారు.

నియోజకవర్గ పరిశీలకుడు రూప్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజల ఆమోదయోగ్యంగా పరిపాలనను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రజలకు మేలు చేస్తేనే ఓటు వేస్తారన్న నమ్మకం సీఎంలో ఉందని, ఆ నమ్మకంతోనే నాలుగేళ్ల జగనన్న పాలనలో ప్రజలు ఎంతమేరకు లబ్ధిపొందారు, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకోవటానికి గడప గడపకు వెళ్తున్నామని, ఆ సమయంలో కూడా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి సీఎం కావాలని అన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, కె.సుబ్బారెడ్డి, ఎం.లాజర్, బి.గురవయ్య, జడ్పీటీసీలు చేదూరి విజయభాస్కర్, వాగ్యానాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, పార్టీ మండల అధ్యక్షులు బి.వి.సుబ్బారెడ్డి, పాలిరెడ్డి కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, సచివాలయాల మండల అధ్యక్షుడు సయ్యద్ జబీవుల్లా పాల్గొన్నారు.

సంక్రాంతి బాబు వస్తున్నాడు... ఆయన మాటలు ప్రజలు నమ్మరు

పశ్చిమ ప్రాంతానికి సంక్రాంతి బాబు వస్తున్నాడు.. వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేస్తాడు, మార్కాపురం జిల్లా అనౌన్స్ చేస్తాడని టీడీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వ్యంగ్యంగా అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు ఎవరు శంకుస్థాపన చేసింది, ఎవరు పూర్తిచేస్తున్నది ప్రజలకు తెలుసని అన్నారు. చంద్రబాబు సీఎం హోదాలో జిల్లాకు 8 పర్యాయాలు వచ్చారని, వచ్చినప్పుడల్లా సంక్రాంతికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని చెప్పేవాడని, సంక్రాంతి వచ్చింది..ఉగాది వచ్చింది..దసరా వచ్చింది.. దీపావళి వచ్చింది కానీ వెలిగొండ ప్రాజెక్టు పనులు ఏమాత్రం ముందుకు వెళ్లలేదని విమర్శించారు. భోగి పండుగ సందర్భంగా వేసుకునే భోగిమంటల్లో తమ గృహాల్లోని పాతసామాన్లు వేసినట్లు 2019లో వచ్చిన ఎన్నికల్లో టీడీపీని ప్రజలు ఆ మంటల్లో వేశారని ఆయన ఎద్దేవా చేశారు. మార్కాపురం జిల్లా చేస్తానని అనౌన్స్ చేస్తాడని ముమ్మరంగా ప్రచారం చేసుకుంటున్నారని, చంద్రబాబునాయుడు 14 సంవత్సరాలు సీఎంగా చేశాడని, రాష్ట్ర విభజన అనంతరం 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగాడని, ఆయన పదవీ కాలంలో ఒక్కటంటే ఒక్క జిల్లాను అనౌన్స్ చేశాడా అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందే చెప్పారు..పార్లమెంటు ప్రాతిపదికగా జిల్లాను చేస్తామని, ఇప్పుడు 13 జిల్లాలుగా చేసింది వాస్తవంకాదా అని ఆయన ప్రశ్నించారు. మార్కాపురం గురించి క్యాబినేట్‌లో చర్చించారని అన్నారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన నాయకుడు ఇమ్మడి కాశీనాథ్, సీపీఐ, సీపీఎం, బీజేపీ నాయకులు తనవద్దకు వచ్చారని, మార్కాపురం జిల్లాగా చేసేందుకు సీఎంకు విజ్ఞాపన పత్రం ఇస్తామని చెప్పారని, ఈ మేరకు అప్పటి మంత్రి, ప్రస్తుత రీజినల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డితో వారిని కలిపించానని అన్నారు. ఈ విషయం గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లామని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని సీఎం చెప్పారని అన్నారు. చంద్రబాబు మాటలు ఎలా ఉంటాయంటే.. జిల్లాలను ఏర్పాటు చేస్తుంటే జగన్‌మోహన్‌రెడ్డికి చంద్రబాబు లెటర్ రాశారని, తన సొంత నియోకజవర్గం కుప్పంను డివిజన్ చేయమని అందులో ఉందని అన్నారు. సిగ్గుండాలి, అంతకాలం సీఎంగా చేసినప్పుడు కనీసం కుప్పంకూడా డివిజన్ చేసుకోలేకపోయాడని ఆయన వ్యంగ్యంగా అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆ లెటర్‌ను చూసి హుందాగా కుప్పంను డివిజన్ చేశారని.. అలాంటిది మీరు వచ్చి మార్కాపురాన్ని జిల్లాగా అనౌన్స్ చేస్తారా అని ప్రశ్నించారు. కన్నతల్లికి అన్నంపెట్టలేనివాడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానన్నట్లుగా చంద్రబాబునాయుడు పనితీరు ఉంటుందని ఎద్దేవా చేశారు. ఇక్కడికి వచ్చి పిట్టలదొర మాటలు చెప్పినట్లు అది చేస్తాను, ఇది చేస్తాను అంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

అసైన్‌మెంట్ ప్రతిపాదనలు అందజేయాలి



మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ కె.శ్రీనివాసులు

- వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు అర్బన్: వ్యవసాయ భూముల అసైన్‌మెంట్ ప్రతిపాదనలు ఈనెల 20వ తేదీలోపు కలెక్టరేట్ కార్యాలయానికి అందజేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డీఆర్ఓ శ్రీలతతో కలిసి రెవెన్యూ అంశాలపై మండల స్థాయి అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అసైన్‌మెంట్ కమిటీ సమావేశం ఈ నెలలో నిర్వహించేందుకు చూస్తున్నామన్నారు. భూముల అసైన్‌మెంట్ ప్రతిపాదనలు స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అదేవిధంగా శ్మశాన భూముల కేటాయింపు వివరాలను జిల్లా కేంద్రానికి పంపాలన్నారు. మ్యుటేషన్, సవరణలు, లావాదేవీ సర్వీసుల సకాలంలో అందించాలన్నారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా గ్రామాల వారీగా సర్వే నెంబర్లతో ప్రత్యేక రిజిస్ట్రేషన్‌లు నిర్వహించాలన్రాఉ. సివిల్ వివాదాలు సాధ్యమైనంత వరకు స్థానికంగా బాధితులే సామరస్యంగా పరిష్కరించుకునేలా చూడాలని ఆదేశించారు. భూముల స్వభావ మార్పిడి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. స్పందన, జగనన్నకు చెబుదాం, డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాల్లో వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలన్నారు. వేసవి దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇబ్బంది పడకుండా గ్రామ స్థాయిలో ప్రధాన కూడళ్లలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నీటి నిర్వహణకు సంబంధించిన ఫొటోలను ప్రతిరోజు డీఆర్ఓకు పంపించాలన్నారు. ఉపాధిహామి పనులు ప్రతిరోజు ఉదయం 6 గంటలకే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగం నుంచి పూర్తి తొలగిస్తామని హెచ్చరించారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా హాజరు నమోదు కావాలన్నారు. సచివాలయాల్లో సర్వీసులకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జలజీవన్ మిషన్ పనులు వేగంగా చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలన్నారు. దీనిలో డీపీఓ నారాయణరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ లక్ష్మారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ కొండయ్య, సీపీఓ వెంకటేశ్వర్లు, పశుసంవర్థక శాఖ జేడీ బేబిరాణి, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి ఉషారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా ఇతర అధికారులు పాల్గొన్నారు.

సెకండ్‌క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్

మేజిస్ట్రేట్లుగా 8 మంది నియామకం

ఒంగోలు: సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్లుగా 8 మందిని నియమిస్తూ లీగల్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ ప్రభుత్వ కార్యదర్శి జి.సత్యప్రభాకరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నలుగురిని రెగ్యులర్ విభాగంలో, మరో నలుగురిని 13వ ఫైనాన్స్ కమిషన్ ప్రాతిపదికన నియమించారు. రెగ్యులర్ విభాగంలో నియమితులైన వారిలో నరహరి శ్రీనివాసరావు–చీరాల, దేశం శెట్టి రమేష్‌బాబు–కందుకూరు, దేవరపల్లి శాంతకుమారి–మార్కాపురం, వేల్పుల సీతారామారావు–ఒంగోలు (ఎక్సైజ్) ఉన్నారు. వీరు 2 సంవత్సరాలపాటు విధుల్లో ఉంటారు. 13వ ఫైనాన్స్ కమిషన్ పరిధిలో నియమితులైన వారిలో మైలా సింగయ్య–అద్దంకి, బొటుకు గంగాధరరావు– దర్శి, కటారు బాలరాజు– కనిగిరి, అమలనాధుని వెంకటేశ్వరరావు– పొదిలి ఉన్నారు. వీరు 2024 మార్చి 31 వరకు ఈ బాధ్యతల్లో ఉంటారు. వీరందరికీ గౌరవ వేతనం రూ.30 వేలు లభిస్తుంది.

దళితులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

● ప్రలోభాలకు గురిచేసేందుకే 20న మార్కాపురంలో పాస్టర్ల సమావేశం

మార్కాపురం: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నారా లోకేష్‌ను కాపాడేందుకే టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మార్కాపురంలో పాస్టర్లతో సమావేశం కావాలని నిర్ణయించారని అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు జాన్ బెన్ని లింగం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్ వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో చంద్రబాబు అరాచకాలు కొనసాగుతూనే ఉన్నాయని, క్రైస్తవులకు మాయమాటలు చెప్పి బుట్టలో వేసుకునే పనిలో ఉన్నారని విమర్శించారు. ఈ నెల 20వ తేదీన పుట్టిన రోజు వేడుకలంటూ మార్కాపురంలో ప్రార్థన చేయాలని పాస్టర్లకు ఆహ్వానం పలకడం ప్రలోభాలకు గురిచేసేందుకేనన్నారు. గతంలో దళితులను ఉద్దేశించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, లేదంటే చంద్రబాబు సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. దైవ సేవకులు వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు.

BRFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Ground & 1st Floors, 31-31-21, Narayan Bhavan, Saibaba Street, Dabagardens, Visakhapatnam - 530020

O.A. No. 367/2023

Summons under sub section (4) of Section 19 of Act r/w sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (procedre) Rules

Between :
Union Bank of India eAndhra Bank, Sri Bapuji Market Complex Branch, Near Venkateswara Temple, Ongole, Prakasam District, AP-523001, represented by its Senior Branch Manager ..... **Aplicant Bank**

And

Mrs. Alapati Lalitha Jyothi, W/o Sri Alapati Krishna Mohan, D.No. 48-3-6/2C, 2nd Lane, Rangu Thota, Ongole, Prakasam District, AP-523001 & others ..... **Defendants**

NOTICE TO Defendant No.2 :
Mrs. Chandana Raghavendra Rao, S/o Sri Bose Babu, D.No. 11-1-5, Gantapalem, Ongole, Prakasam District, AP - 523001.

SUMMONS FOR PUBLICATION IN NEWSPAPER

Whereas, OA No. 367/2023 was listed before the Honourable Presiding Officer/Registrar on **09-05-2023.** Whereas this Honorable Tribunal is pleased to issue summons / notice on the said application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 33,31,037, 24 ps (application along with copies of documents etc annexed) In accodance with sub section 4 of section 19 of the Act, you, the defendants are directed as under:
i) To show-cause within 30 days onthe service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial 3A of the original application'
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properies disclosed under senior no 3 A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;\
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course business any of the assets over which the security interest is created and / or other assets and properties specified or disclosed under senior no 3 A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presding Officer / Registrar **09th May, 2023** at 10.30 am failing the application shall be heard and decided in your absence.
Given under by hand and seal of this Tribunal on this the 12th day of April, 2023.

Signature of the Officer Authorized to issue the summons

BRFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Ground & 1st Floors, 31-31-21, Narayan Bhavan, Saibaba Street, Dabagardens, Visakhapatnam - 530020

O.A. No. 363/2023

Summons under sub section (4) of Section 19 of Act r/w sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (procedre) Rules

Between :
Union Bank of India eAndhra Bank, Sri Bapuji Market Complex Branch, Near Venkateswara Temple, Ongole, Prakasam District, AP-523001, ... **Aplicant Bank**

And

Mrs. Batchu Sailaja, W/o Sri Sri Satish Krishna, Flat No. 302, Abhiram Enclave, Rikshala Bazar, Islampet, Ongole, Prakasam District, AP-523001 & Others..... **Defendants**

NOTICE TO Defendant No.1 :
Mrs Batchu Sailaja, W/o Sri Sri Satish Krishna, Flat No. 302, Abhiram Enclave, Rikshala Bazar, Islampet, Ongole, Prakasam District, AP-523001.
Also @ Mrs. Batchu Sailaja, W/o Sri Sri Satish Krishna, Falt No. F1, First Floor, No. 83/9, Old D No. 6-4, Sindu Residency Apartments, Kunchanapalli Village, / Panchayat, Tadepalli Mandal, Mangalagiri, Guntur District, AP-522 501.
Defendant No.2 :
Mr Batchu Sri Satish Krishna, S/o Sri Sarabgeswara Rao, Flat No. 302, Abhiram Enclave, Rikshala Bazar, Islampet, Ongole, Prakasam District, AP - 523001
Also @ Mr. Batchu Satish Krishna, S/o Sri Sarabheswara Rao, Flat No. F1, First Floor, No. 83/9, Old D.No. 6-4, Sindu Residency Apartments, Kunchanapalli Village, / Panchayat, Tadepalli Mandal, Mangalagiri, Guntur District, AP - 522501.

SUMMONS FOR PUBLICATION IN NEWSPAPER

Whereas, OA No. 363/2023 was listed before the Honourable Presiding Officer/Registrar on 09-05-2023. Whereas this Honorable Tribunal is pleased to issue summons / notice on the said application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 24,82,670,64 ps (application along with copies of documents etc annexed) In accodance with sub section 4 of section 19 of the Act, you, the defendants are directed as under:
i) To show-cause within 30 days onthe service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial 3A of the original application'
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properies disclosed under senior no 3 A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;\
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course business any of the assets over which the security interest is created and / or other assets and properties specified or disclosed under senior no 3 A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presding Officer / Registrar **09th May, 2023** at 10.30 am failing the application shall be heard and decided in your absence.
Given under by hand and seal of this Tribunal on this the 12th day of April, 2023.

Signature of the Officer Authorized to issue the summons

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530 020

FORM- 17
(See rule 53 of the Second Schedule to the Income tax Act, 1961)

NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

R.P. No.828 of 2019 in OA No. 786 of 2018

UNION BANK OF INDIA,
Kamepalli Branch, Prakasam District
Versus
Tatikonda Raghavulu & others

To
(CD-1) **Tatikonda Raghavulu, S/o Bapaiah,**
Resident of Ravulakollu Village, Ponnalur Mandalam, Prakasam District.
(CD-3) **Uppalapati Mallikarjuna Rao, S/o Narasaiah,**
Resident of Ravulakollu Village, Ponnalur Mandalam, Prakasam District.

Whereas in execution of Recovery Certificate dated **28.01.2021 in O.A.No. 786/2018 for Rs. 14,41,692.25ps.** with future interest @ 12.75% p.a. with half yearly rests from 27.06.2018 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors / Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SCHEDULE PROPERTIES

Item No. 1: (belongs to D1)
All that land measuring Ac.6.21 cents in Patta No.263. Ravulakollu Village, Ponnaluru Mandalam, Prakasnm District as mentioned below:

S.No	1	2	3	4	5
Sy no.	282/1	288/2	289/1	392	329/6
Extent	1.11	1.00	0.96	2.33	0.81

S.No.282/2 AC 1.00 CENTS
East : Tatikonda Malyadri Land, **West :** Carcar Donka,
South : Tatikonda Venkateswarlu Land, **North :** Tatikonda Brahmaiah Land.
S.No.288/2 AC 1.00 CENTS
East : Tatikonda Satyanarayana Land, **West :** Tatikonda Brahmaiah,
South : Tatikonda Malyadri Land, **North :** Tatikonda Brahmaiah Land.
S.No.329/6 AC 0.81 CENTS
East : Paladugu Venkateswarlu Land, **West :** Paladugu Venkateswarulu,
South : Bathina Sudhakar Land, **North :** Miriyam Ankaiah.
S.No.392 AC 2.33 CENTS
East : Paladugu Venkateswarulu Land, **West :** Tatikonda Brahmaiah Land,
South : Paladugu Yallamanda, **North :** Tatikonda Brahmaiah Land.
S.No.289/1 AC 0.96CENTS
East : Tatikonda Satyanarayana Land, **West :** Tatikonda Brahmaiah,
South : Tatikonda Malyadri Land, **North :** Tatikonda Brahmaiah Land.

Item No.2: (belongs to D2)
All that land measuring Ac.1.64 Cents in Patta No.910, Ravulakollu Village Ponnaluru Mandalam, Prakasam District as mentioned below:

S.No.	1	2	3
Survey No	425	432	162
Extent	0.49	1.02	0.13

S.No.425 0.49 CENTS
East : Ch.Venkata Subbaiah, **West :** Vagu, **South :** Kandi Venkateswarlu,
North : Gajulu Aadaiah
S.No. 432 AC 1.02 CENTS
East : Paladugu Rambotlu Land, **West :** Tatikonda Brahmaiah Land
South : Paladugu Venkateswarlu, **North :** Tatikonda Brahmaiah Land.
S.No.162 AC 0.13 CENTS
East : Vagu, **West :** Tatikonda Venkateswarlu Land, **South :** Vagu,
North : Kola Chinna Kotaiah.

(Given under my hand and seal of this Tribunal at Vishkhapatnam on the 14th February, 2023)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

మూల్యాంకనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

● ఉత్తర్వులు అందుకున్న ప్రతి ఒక్కరూ విధులకు హాజరుకావాల్సిందే
● స్పాట్ సెంటర్లో ఎవరూ సెల్ వినియోగించరాదు
● ఉదయం 9 గంటలకు వస్తే సాయంత్రం మూల్యాంకనం ముగిస్తేనే బయటకు
● వేసవి దృష్ట్యా మౌలిక సౌకర్యాలతోపాటు అందుబాటులో వైద్యసేవలు
● మీడియాతో జిల్లా పరిశీలకుడు డాక్టర్ ఎంఆర్ ప్రసన్నకుమార్


మీడియాతో మాట్లాడుతున్న జిల్లా పరిశీలకులు డాక్టర్ ఎంఆర్ ప్రసన్నకుమార్)

ఒంగోలు: మూల్యాంకనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని పదో తరగతి మూల్యాంకన కేంద్రం పరిశీలకులు, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ డాక్టర్ ఎంఆర్ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక డీఆర్ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. బల్లలు, కుర్చీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి వసతి, టాయిలెట్ల నిర్వహణ తదితరాలకు సంబంధించి అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. అంతే కాకుండా పదిమంది అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లతో ప్రత్యేకంగా సమీక్షించి ఇంకా ఎటువంటి సౌకర్యాలు అవసరం తదితర అంశాలపైన సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన అదే స్పాట్‌లో మీడియాతో మాట్లాడి పలు విషయాలు వివరించారు.

ఆంగ్లానికి అత్యధిక జవాబు పత్రాలు:
మూల్యాంకనానికి జిల్లాకు వచ్చిన జవాబు పత్రాలను పరిశీలిస్తే ఆంగ్లంకు అత్యధికంగా 44,740 పత్రాలు వచ్చాయన్నారు. సెకండ్ హయ్యస్ట్ సోషల్ 40 వేలుగా ఉన్నట్లు తెలిపారు. సబ్జక్టుల వారీగా పరిశీలిస్తే తెలుగు 14,767, కాంపోజిట్ తెలుగు 5,051, సంస్కృతం 3,770, హిందీ 26,943, ఆంగ్లం 44,740, గణితం 24,075, ఫిజిక్స్ 27,016, బయాలజీ 27,016, సోషల్ 42 వేలు, ఒకేషనల్ 1,868 , మొత్తం 2,17,214. జవాబు పత్రాల మూల్యాంకనానికి సంబంధించి 262 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 786 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 262 మంది స్పెషల్ అసిస్టెంట్‌లే ఉన్నారు. గత ఏడాది వరకు ఒక్కో టేబుల్‌కు 8 మంది ఉండేవారని, కానీ ఈ దఫా టేబుల్‌కు ఐదుగురు మాత్రమే ఉంటారన్నారు. వారిలో ఒక చీఫ్, ముగ్గురు అసిస్టెంట్ ఎగ్జామినర్లు, ఒకరు స్పెషల్ అసిస్టెంట్ ఉంటారు. ఒక్కో అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు రోజుకు 40 పేపర్లు మాత్రమే అందిస్తారు. అవి కూడా ఉదయం 20, సాయంత్రం సెషన్‌లో మరో 20 ఇస్తారు.

సమయపాలన తప్పనిసరి:
మూల్యాంకన విధులకు నియమితులైన వారు తప్పనిసరిగా బుధవారం ఉదయం 9 గంటలకల్లా మూల్యాంకన కేంద్రంలో హాజరు కావాలి. ఎవరికి ఎటువంటి మినహాయింపులు ఉండవు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 2 గంటల వరకు లంచ్ టైమ్ ఉంటుంది. 40 పత్రాలు మూల్యాంకనం చేసిన వారు సాయంత్రం 4.30 గంటల తరువాత వెళ్లిపోవచ్చు. ఎవరైనా తమ వెంట సెల్‌ఫోన్‌లు తెచ్చుకుంటే వాటిని మూల్యాంకన కేంద్రంలో ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదు. వాటిని వినియోగిస్తూ మూల్యాంకనం చేయడం అంగీకరించం. అదే విధంగా ఒక సబ్జక్టు పత్రాలను మూల్యాంకనం చేసేందుకు వచ్చిన వారు వేరే సబ్జక్టుకు సంబంధించిన జవాబు పత్రాల గదుల్లోకి వెళ్లడానికి వీల్లేదు. ఎవరైనా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.

క్యాంటీన్ సదుపాయం:
మూల్యాంకనానికి వచ్చే సిబ్బంది అంతా ఉదయం 9 గంటలకు లోపలకు వస్తే తిరిగి విధులు ముగిస్తేనే బయటకు పంపేందుకు అనుమతిస్తారు. తమతోపాటు లంచ్ తెచ్చుకుంటే వారు లంచ్ టైమ్‌లో భోజనం చేయవచ్చు. లంచ్ తెచ్చుకోని వారు మాత్రం మూల్యాంకన కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేస్తున్న క్యాంటీన్‌లో భోజనం చేయవచ్చు. బంధువులు, మిత్రులు ఎవరినీ మూల్యాంకన కేంద్రంలోకి తీసుకురావడానికి వీల్లేదు. తమ వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు డీఆర్ఆర్ఎం ఆవరణలో ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించారు. మూల్యాంకనం జరుగుతున్నంతసేపు పాఠశాల గ్రౌండులోకి కూడా ఎవరిని అనుమతించకుండా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ముందస్తు జాగ్రత్తలు:
వేసవి దృష్ట్యా మూల్యాంకన కేంద్రంలో ప్రత్యేకంగా వైద్య టీములను కూడా సిద్ధం చేశారు. కరోన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది అంతా మాస్కులు ధరించి రావాలి. మూల్యాంకన కేంద్రంలో శానిటైజర్లను సిద్ధం చేశారు. ఎవరైనా సంబంధిత సబ్జక్టును మూడు సంవత్సరాలు బోధన పూర్తిచేసి ఉంటే ఆసక్తిగల ఉపాధ్యాయులు మూల్యాంకనం చేసేందుకు ఆసక్తి ఉంటే వారు నేరుగా మూల్యాంకన కేంద్రానికి హాజరుకావాలని, వారికి అప్పటికప్పుడే ఉత్తర్వులు కూడా అందిస్తామని జిల్లా పరిశీలకుడు డాక్టర్ ఎంఆర్ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉమ్మడి బోర్డు కార్యదర్శి డి.వెంకారెడ్డి, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ శివకుమార్ పాల్గొన్నారు.

దూసుకొచ్చిన మృత్యువు!


ట్రావెల్ బస్సు ప్రమాదంలో గాయపడ్డ కూలీలు


ట్రక్కును ఢీకొన్న ట్రావెల్స్ బస్సు


ఆస్పత్రిలో మృతి చెందిన నాగేశ్వరరావు

● ట్రక్కును ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు
● కురిచేడు మండలం వెంగాయపాలెం వద్ద ఘటన
● ఒకరు మృతి.. 9 మందికి గాయాలు
● క్షతగాత్రులందరూ వలస కూలీలే..

కురిచేడు: కూలీలతో వెళ్తున్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొట్టడంతో వాగులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో 9 మందికి గాయాలయ్యాయి. కురిచేడు మండలం వెంగాయపాలెం వద్ద మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఈ ప్రమాదం వివరాలిలా ఉన్నాయి. రాజమండ్రి, అల్లూరి సీతారామరాజు జిల్లా జడ్డంగి, కాకినాడ జిల్లా ఏలేశ్వరం ఏబీ కాలనీకి చెందిన సుమారు 15 కుటుంబాల వారు 5 నెలల క్రితం పొగాకు తోటల్లో కంకులు కోసేందుకు వలస వచ్చారు. పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం నరసాయపాలెం పోలేరమ్మ గుడివద్ద తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. రోజులాగే మంగళవారం కూడా మండలంలోని పడమర వీరాయపాలెం గ్రామ రైతులు తమ ట్రక్కులో కూలీలను తీసుకొస్తుండగా కె.కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో.. ట్రక్కు వాగులో పడిపోయింది. ట్రక్కులో ప్రయాణిస్తున్న పది మంది కూలీలకు గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి క్షతగాత్రులను ప్రైవేట్ వాహనంలో స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వినుకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి 108 వాహనంలో తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లింగం నాగేశ్వరరావు(55) మృతి చెందాడు. ఈ ఘటనలో సూరిబాబు, బీకృష్ణ, అర్జున్, గోపాలకృష్ణ, చిన్నా, ఎం.రాంబాబు, ఆర్.వెంకటరమణ, జి.రాంబాబు, చంటికి గాయాలయ్యాయి. బస్సు డోర్ లాక్ కావడంతో ప్రయాణికులు కిటికీల నుంచి బయటపడ్డారు. ఆర్టీసీ బస్సుల్లో వారి గమ్యస్థానాలకు వెళ్లారు.

మరో మూడు నిమిషాల్లో ట్రక్కు మెయిన్ రోడ్ దిగి పడమన వీరాయపాలెం మార్గంలోకి ప్రవేశించేదని, ఇంతలోనే బస్సు రూపంలో ప్రమాదం ముంచుకొచ్చిందని కూలీలు లబోదిబోమన్నారు. తమలో ఒకరు మృత్యువాత పడటంతో కూలీలంతా కన్నీటి పర్యంతమయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.దేవకుమార్ తెలిపారు.

జీజీహెచ్‌లో రోగి ఆత్మహత్య

● మూడో అంతస్తు నుంచి దూకిన వైనం

ఒంగోలు అర్బన్: జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఓ రోగి ఆస్పత్రి మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం చోటుచేసుకున్న ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. సంతనూతలపాడు మండలం ఎనికపాడు గ్రామానికి చెందిన కొనికి నారాయణ కడుపు నొప్పితో బాధపడుతూ రెండు రోజుల క్రితం జీజీహెచ్‌కు వచ్చాడు. ప్రాథమిక పరీక్షల అనంతరం ఐసీయూలో ఉంచి వైద్యం అందించారు. సోమవారం సాయంత్రం ఐసీయూ నుంచి 317 నంబర్ వార్డుకు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే మంగళవారం గదిని శుభ్రపరిచే సమయంలో నారాయణ బాత్‌రూమ్‌కు వెళ్లాడు. కాసేపటి తర్వాత ఆయన బంధువులు, పారిశుధ్య సిబ్బంది సిబ్బంది గది నుంచి బయటకు వచ్చారు. తిరిగి గదిలోకి వచ్చిన బంధువులు.. బెడ్‌పై నారాయణ లేకపోవడాన్ని గమనించి బాత్‌రూమ్‌లో ఉన్నాడేమోనని పరిశీలించారు. అక్కడా లేకపోవడంతో వార్డులో వెతకడం ప్రారంభించారు. ఇంతలోనే నారాయణ ఆస్పత్రి పైనుంచి దూకినట్లు తెలియడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే నారాయణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

రోగి మృతి దురదృష్టకరం
ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నారాయణ ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని జీజీహెచ్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, ఆర్ఎంఓ చైతన్యవర్మ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు.

క్రేన్ కింద పడి యువకుడు మృతి

యర్రగొండపాలెం: క్రేన్ పడిపోకుండా ఆపేందుకు ప్రయత్నించిన ఓ యువకుడు దాని కింద పడి మృత్యువాతపడ్డాడు. ఈ సంఘటన మండలంలోని వీరభద్రాపురంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. గ్రామంలోని స్కూల్లో నిర్వహిస్తున్న పనులకు అవసరమైన కాంక్రీట్‌ను క్రేన్ సాయంతో పైకి ఎత్తుతున్నారు. ఈ క్రమంలో క్రేన్ ఒరిగింది. అది కింద పడకుండా ఆపేందుకు ప్రయత్నించిన క్రేన్ యజమాని ఏడుకొండలు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఏడుకొండలు మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.కోటయ్య తెలిపారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిస్తాం


మాట్లాడుతున్న బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ దియోధర్

● బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ దియోధర్

ఒంగోలు అర్బన్: అంటరానితనం రూపుమాపాలని అనితర కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ దియోధర్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అంబేడ్కర్ జయంత్యుత్సవాల నేపథ్యంలో ఒంగోలులో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సునీల్ దియోధర్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యధిక చదువు చదివిన వ్యక్తి బీఆర్ అంబేడ్కర్ అని చెప్పారు. అంటరానితనానికి గురైన దళితుల కోసం చిన్ననాటి నుంచే పోరాడిన అంబేడ్కర్.. ఎస్సీఎస్టీలకు చట్టసభల్లో స్థానం కల్పించారన్నారు. ఆయన ఆశయాలను బీజేపీ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి, నాయకులు రమేష్‌నాయుడు, లక్ష్మణ్, పి.మోజీ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టరును ఢీకొట్టిన బైక్

● తమిళనాడు యువకుడు మృతి


నేసాకుమార్ జాకబ్‌రాజ్ (ఫైల్)

సింగరాయకొండ: జామాయిల్ కర్ర లోడ్‌తో రాంగ్ రూట్‌లో వస్తున్న ట్రాక్టరును బైక్ ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు మృత్యువాతపడ్డాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి సింగరాయకొండ సౌత్ బైపాస్ వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం తిరునల్వేలి జిల్లా ఇనాం కోవిల్‌పట్టి ప్రాంతానికి చెందిన నేసా కుమార్ జాకబ్‌రాజ్(27) బైక్‌పై నెల్లూరు వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో రాంగ్ రూట్‌లో జామాయిల్ కర్రతో వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు.

తీవ్రంగా గాయపడిన జాకబ్‌రాజ్‌ను స్థానికులు సింగరాయకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమా తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

పొదిలి: స్థానిక విశ్వనాథపురంలోని ఓ గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించింది. వివరాలు.. ఆర్టీసీ రిటైర్డ్ కండక్టర్ పందిటి ప్రేమానందం గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఫ్రిజ్, ఫ్యాన్లు, టీవీ ఇతర ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోయాయి. మంటలు చెలరేగటంతో కొన్ని వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. దర్శి అగ్నిమాపకదళ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు. సుమారు లక్ష విలువైన వస్తువులు కాలిపోయినట్లు బాధితుడు పేర్కొన్నారు.


త్రిపురాంతకంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి సురేష్

ఇఫ్తార్ విందులో మంత్రి సురేష్

త్రిపురాంతకం: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని త్రిపురాంతకంలో ముస్లింలు ఏర్పాటు చేసిన ఆత్మీయ ఇఫ్తార్ విందులో రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. పండగ సంతోషంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, ఎంపీటీసీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్వీ పిచ్చయ్య, వైఎస్సార్ సీపీ కన్వీనర్ శింగారెడ్డి పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION – APMSIDC DIVISION ONGOLE

TENDER NOTICE

No.1/EE/APMSIDC/OGL/2023-24/ **Dt.13-04-2023**

Tenders are invited for four works one work Repairs to Auditorium building at GGH Ongole and three works for Civil repairs for Standardization of Labour Rooms in CHCs at Cumbum, Martur&Addanki" (Rs.9.50 Rs.11.50, Rs.24.00 & Rs.13.00 Lakhs). Last date for receipt of tender Dt.2.5.2023, 3.00 PM details can be had at website **www.apeprocurement.gov.in**

Sd/- Executive Engineer, APMSIDC Division, Ongole.

గిద్దలూరు నగర పంచాయితీ
బహిరంగ వేలం పాటల ప్రకటన

గిద్దలూరు నగర పంచాయితీకి సంబంధించిన రైల్వేస్టేషన్ వెళ్ళే దారిలో – ఏ.టీ.యం ప్రక్కన గల 3 షాపురూములకు తేది : **01-05-2023** నుండి **30-04-2026** వరకు గిద్దలూరు నగర పంచాయితి కౌన్సిలు వారి తేది : **29-03-2023**న గల చర్యకు లోబడి 3 సంవత్సరముల పాటు హక్కు పొందుటకు తేది : **24-04-2023**న నగర పంచాయితి ఆఫీసు ఆవరణములో **సోమవారము ఉదయం 11గం॥లకు** బహిరంగ వేలం పాటలు నగర పంచాయితీ ఆఫీసు ఆవరణములో బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును. సదరు వేలం పాటలు పాల్గొనదలచిన వారు తేది: **24-04-2023** లోపు నిర్ణీత సాల్వెన్సీ సర్టిఫికేట్‌తో ఆఫీస్‌లోని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ లేదా ఎ1 గుమస్తాను అందజేసి వేలం పాటలో పాల్గొన వచ్చును. ఇతర అన్ని విషయమల కొరకు ఆఫీసు పని వేళలల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కమీషనరు, గిద్దలూరు నగర పంచాయితీ.

ఆర్.ఓ.సి.నెం. 176/2022/ఏ1-1 తేది. 18.04.2023 మార్కాపురం

మార్కాపురం పురపాలక సంఘము
బహిరంగ వేలం ప్రకటన

మార్కాపురం పురపాలక సంఘం ఎదురుగా గల ప్రస్తుత కూరగాయల మార్కెట్ స్థానమున సర్వేనెం. 317/5 లో గ్రౌండ్ ఫ్లోర్–40, ఫస్ట్ ఫ్లోర్–40 మొత్తము **'80'** షాపురూములతో **'కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్'** నిర్మాణమును చేయుటకు గాను తేది. 24.04.2023, సోమవారము ఉదయము గం॥ 11.00 ల నుండి పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగవేలము నిర్వహించబడును. గుత్తకాలము: షాపురూమును స్వాధీనము చేసిన తేది నుండి 5 సం॥లు.

తేది. 12.04.2023 న గల శ్రీయుత చైర్‌పర్సన్, మార్కాపురం పురపాలక సంఘము వారి ముందస్తు ఆమోదము మేరకు సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువను రూ.6,00,000/-ల నుండి రూ.4,00,000/- లకు తగ్గించడమైనదని పాటదారులకు తెలియజేయడమైనది.

సాల్వెన్సీ మొత్తము రూ. (ఒక్కొక్కషాపునకు)	ధరావత్తు రూ. (ఒక్కొక్కషాపునకు)
4,00,000/-	1,50,000/-

కావున పాటలో పాల్గొనుటకు ఆసక్తి కలవారు మిగతా వివరములను కార్యాలయము పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

కమీషనరు, మార్కాపురం పురపాలక సంఘం